RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి81 పేజీలు 04 గురువారం04 సెప్టెంబర్ 2025

## ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత..

### హరీష్‌రావు,సంతోష్ టార్గెట్‌గా తీవ్ర విమర్శలు



మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత తొలిసారి మాట్లాడారు.. మీడియాతో మాట్లాడిన కవిత మరోసారి హరీష్‌రావు, సంతోష్ రావు టార్గెట్‌గా తీవ్ర విమర్శలు చేశారు. హరీష్, సంతోష్ ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ కాదంటూ వ్యాఖ్యానించారు. హరీష్ ట్రబుల్ షూటర్ కాదు, డబుల్ షూటర్ అంటూ పేర్కొన్నారు. ట్రబుల్ క్రియేట్ చేసేదీ ఆయనే.. సాల్వ్ చేసినట్టు చెప్పుకునేదీ ఆయనే.. రామన్నను ఓడించడానికి సిరిసిల్లకు 60 లక్షలు పంపారు అంటూ కవిత పేర్కొన్నారు. ఆరడుగుల బుల్లెట్ నాకు గాయం చేసింది, తర్వాత మీవంతే.. అంటూ కేటీఆర్ ను ఉద్దేశిస్తూ కవిత పేర్కొన్నారు.దుబ్బాక, హుజూరాబాద్ ఓటమికి హరీష్ కారణమని కవిత ఆరోపించారు. సంతోష్‌రావుకు ధనదాహం చాలా ఎక్కువ.. నేరెళ్ల దళితులను సంతోష్‌రావు ఇబ్బందిపెట్టారు.. కాంగ్రెస్‌తో హరీష్, సంతోష్ గ్యాంగులు కుమ్మక్కయ్యాయంటూ కవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. హరీష్, సంతోష్ ఇద్దరూ మేకవన్నె పులులంటూ పేర్కొన్నారు.టీఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి ఈటల, మైనంపల్లి, జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు అంతా.. పార్టీ వీడి వెళ్లిపోయింది హరీష్‌రావు వల్లే అంటూ కవిత ఆరోపించారు.



## నేను నాయకుడిని..
## ఉంటేముందుంటా

మన సాక్షి గొంతుక డెస్క్ అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి కుటుంబంలో తగాదాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. పాపం ఊరికే పోదన్నారు. ఆ పాపాలు వెంటాడుతూనే ఉంటాయి.. ఖచ్చితంగా అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. ఒకరివెనక ఒకరు ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు ..అంత చెత్తగాళ్ళ వెనక నేనెందుకు ఉంటానని ప్రశ్నించారు. నేను నాయకుడిని.. ఉంటే ముందుంటా%ొ% నా వాళ్లకు తోడుగా ఉంటానని ప్రకటించారు. వాళ్ళ కుటుంబంలో వాళ్లు వాళ్లు కత్తులతో పొడుచుకుని హరీష్, సంతోష్ వెనక రేవంత్ రెడ్డి ఉన్నారని ఒకరంటే%ొ% లేదు లేదు కవిత వెనకాల రేవంత్ రెడ్డి ఉన్నారని ఇంకొకరంటున్నారని విమర్శలు గుప్పించారు.



## వాళ్లంతా కలిసి ఆడుతున్న డ్రామా

మన సాక్షి గొంతుక డెస్క్ కవిత రాజీనామాచేస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ఇష్యూను డైవర్ట్ చేయడానికి వాళ్లంతా కలిసి ఈ డ్రామా ఆడుతున్నారని బండి సంజయ్ విమర్శించారు.కవిత రాజీనామాతో తెలంగాణ ప్రజలకు ఏమి ఒరిగేది లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామా ఇది. ప్రజలు వాళ్ల డ్రామాలను పూర్తిగా అర్థం చేసుకుంటున్నారు. తెలంగాణలో ఎన్నికలు జరిగితే అధికారంలోకి వచ్చేది బీజేపీనే.ఆ పార్టీకి కాంగ్రెస్ వత్తాసు పలుకుతుందని బండి సంజయ్ అన్నారు.

## తగ్గనున్న నిత్యావసర వస్తువుల ధరలు

మన సాక్షి గొంతుక డెస్క్ మనీకంట్రోల్ నివేదిక ప్రకారం, దాదాపు 175 వస్తువులపై జీఎస్టీ తగ్గించే అవకాశాలున్నాయని సమాచారం. వీటిలో బాదం, స్నాక్స్, రెడీ టు ఈట్ ఫుడ్ ఐటమ్స్, జామ్, నెయ్యి, వెన్న, ఊరగాయలు వంటి ఆహార పదార్థాలతో పాటు ఆటోమొబైల్ రంగానికి చెందిన ట్రాక్టర్లు, కార్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, ఏసీలు, ఫ్రిజ్‌లు వంటి గృహోపయోగ వస్తువులు కూడా ఉన్నాయి. ఈ ప్రతిపాదనలు అమలైతే, ప్రస్తుతం సగటు జీఎస్టీ రేటు 11.5 శాతంగా ఉన్నప్పటికీ, అది 10 శాతం కన్నా తక్కువకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది తుది వినియోగదారులకు తక్కువ ధరల రూపంలో ప్రయోజనం కలిగించే మార్గం కావొచ్చని చెబుతున్నారు.




## ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు

మన సాక్షి గొంతుక డెస్క్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారు.ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది




## గణేశ్ నిమజ్జనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు


మన సాక్షి గొంతుక డెస్క్ నగరంలోని హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ వద్ద జరిగే వినాయక నిమజ్జనాన్ని చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా జనాలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది.వినాయక చవితి సందర్భంగా నగరంలో ప్రత్యేక బస్సులు నడుతున్నట్టు తెలిపింది. భక్తులు ప్రైవేటు వాహనాలలో రాకుండా పబ్లిక్ రావాణా సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించింది.



## సఫాయి కార్మికులు మండల పరిషత్


# కార్యాలయం ముందు నిరసన

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుమండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు ప్రభుత్వం నుండి జీతాలు ఇవ్వడం లేదని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందించారు సపాయి కార్మికుల అధ్యక్షులు లోకిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా మా బతుకులు మారుస్తలేరు మా గురించి పట్టించుకోవడం లేదు వెట్టి చాకిరి చేయించుకొని మమ్ములను గాలికి వదిలేస్తున్నారు సఫాయి కార్మికులు పంచాయతీ సిబ్బంది జీతాలు ప్రభుత్వం చెల్లించాలి గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు ఇవ్వాలి పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి జీవో నెంబర్ 51ని సవరించాలి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఐదు లక్షల బీమా అందించాలి ప్రభుత్వం కోరారు ఈ కార్యక్రమంలో రాజు కిషన్ విజయ భారతమ్మ అశోక్ పల్నాటి బాబు బడుగు బిక్షపతి వివిధ గ్రామాల కార్మికులు నిరసన కార్యక్రమాలు పాల్గొన్నారు




## పెళ్లి సంబంధం కోసం వెతికేటప్పుడు జాగ్రత్త

# వహించండి.. హైదరాబాద్ పోలీస్




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 3 హైదరాబాద్ వరుడు వధువు పెళ్లి సంబంధాల కోసం వివిధ వెబ్ సైట్ లో వెతికేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ పోలీసులు సూచిస్తున్నారు. మ్యాట్రిమోనీ వెబ్ సైట్ లో కనిపించే ప్రొఫైల్స్ అన్ని నిజం కాదని అందులో చాలా ఫేక్ ఉన్నాయని దీని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని వారు అన్నారు. ఇందులో డబ్బులు జమ చేయకండి ఎదుటివారి మాటలు నమ్మి పెట్టుబడులు పెట్టకండి అని హైదరాబాద్ పోలీసులు సూచించారు ఇటీవల అందమైన అమ్మాయిల ప్రొఫైల్ ఫోటోలు పెట్టి చాలామందిని బురిడి కొట్టిస్తున్న ఘటనలు మా దృష్టికి వచ్చినాయని వాటిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని వారు తెలిపారు. సంబంధాల కోసం వెతికే వరుడు వధువు పెద్దలు జాగ్రత్తలు వహించాలని లేకపోతే మోసపోయే ప్రమాదం పొంచి ఉందని వారు అన్నారు. వివిధ వెబ్ సైట్ లలో అమ్మాయిల ఫోటోలను చూసి మోసపోవద్దని వారు విజ్ఞప్తి చేశారు.



## మృతుడి కుటుంబానికి

# కే హెచ్ ఆర్ ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(యం)మండలం తుక్కపురం గ్రామం లో సంగపాక యాదగిరి మృతి చెందారు,విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హారదీప్ రెడ్డి సహాయంతో 5000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల బలనరసింహ,సామ బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ చిక్కిరి మంగమ్మ రవి,కలవల నరేష్,మాజీ ఎంపీటీసీ సంఘపాక బాల్ నరసింహ, నెమ్మని,గోపాల్,మెడబోయిన యాదగిరి,కల్వల సత్యనారాయణ,కవిడే స్వామి,మల్లెల నరేష్,చెరుకు రాములు, చిక్కిరీ చంద్రయ్య,కాల్వల లింగయ్య తదితరులు పాల్గొన్నారు,

# ఆర్ ఎఫ్ సి ఎల్ రామగుండం వేగంగా.కొనసాగుతున్న మరమ్మతులు




మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ ఏరియా.మెగా ఆపరేషన్ పాలసీలో ఇన్సూరెన్స్ఆర్ఎప్సిఎల్లో యంత్రాల వైఫల్యంతో ఉత్పత్తికి నష్టం జరిగితే మెగా ఆపరేషన్ పాటన్ ఇన్సూరెన్స్ లభించనున్నది. రూ.8000కోట్లతో నిర్మించిన ఈ వ శ్రమ యేటా రూ. 8000కోట్ల టర్నోవర్ వ్యాపారం చేస్తుంది. 1284 ఎకరాల భూములతోపాటు ఆస్తులు ఉన్నాయి. యాజమాన్యం రూ.2500కోట్లు యంత్రాలపై ఇస్సూరెన్స్ చేసినట్లు తెలుస్తుంది. ప్రభుత్వరంగ ఇన్సూ రెన్స్ సంస్థ మెగా ఆపరేషన్ పాలసీలో ఇన్సూరెన్స్ ఉన్నది. ఆపరేషన్ వైపర్యాలతో ఉత్పత్తి నష్టం జరిగితే ఇన్సూరెన్స్ లభించనున్నది. గతంలో కూడా ఆర్ఎస్ సీఎల్ ఇన్సూరెన్స్ క్లైమ్ చేసింది. రోజుకు సుమారు రూ.కోటికి పైగా ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంది. జూలై పట్నాన్లో 18 రోజులు, ఆగస్టు పబ్ డౌన్లో 10రోజులకు పైగా ఉత్పత్తి నిలిచిపోయింది. సుమారు రూ.35 నుంచి రూ.10కోట్లు ఇన్సూరెన్స్ క్లైమ్ అయ్యే అవకాశం ఉంది. దీనికి తోడు గ్యాస్ చార్జీల భారం కూడా తప్పనున్నది. సంస్థకు రూ.150కోట్ల ఉత్పత్తి నష్టం జరిగినా గ్యాస్ చార్జీలు, ఇన్సూరెన్సుతో పెద్దగా నష్ట ప్రభావం ఉండదు.ఆర్ఎఫ్సీఎల్ ఆగస్టు మానంలో 65వేల టన్నుల రాష్ట్రానికి యూరియా ఇవ్వాల్సి ఉంది. ఆగస్టు నుంచి 14వ తేది వరకు 20 వేల బస్సులు వచ్చింది. వర్షాకాల సీజన్లో యూరియా వాడకంలో ఆగస్టు మాసం కీలకం, ఆగస్టు 14న షట్ డౌన్ కావడంతో ఉత్పత్తి సరఫరా నిలిచిపోయింది. దీంతో రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. దీని ప్రభావం ఢిల్లీని పార్లమెంట్లో వాయిదా తీర్మానం వరక సమస్య వెళ్లింది.



# నేత్ర దానం చేసిన మృతుడి కుటుంబ సభ్యులు..

## ఆర్థికసహాయం అందజేత...

ఖిల్లా ఘనపూర్ మండల్. సెప్టెంబర్ 03(మన సాక్షి గొంతుక :)ఖిల్లా ఘనపూర్మండల కేంద్రానికి చెందిన క్యామా బాను ప్రకాష్ నిన్న హైదరాబాద్ లో జరిగిన బైక్ యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది వారి కుటుంబ సభ్యులు అతడి కళ్ళను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు డాక్టర్స్ బృందం పాల్గొన్నారు.ఖిల్లా ఘనపూర్ మండలానికి చెందిన ఆదర్శ యువజన సంఘమ్ సభ్యుడు క్యామా బాను ప్రకాష్ నిన్న బైక్ యాక్సిడెంట్ లో చనిపోయారు ఈ విషయం తెలుసు కున్న గ్రూప్ సభ్యులు వారి కుటుంబానికి 20 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆదర్శ యువజన సంఘమ్. సభ్యులు పాల్గొన్నారు..

# వినాయకునికి 108 నైవేద్యాలు



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 03: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకునికి 108 నైవేద్యాలు సమర్పించారు.ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, వినాయకుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.మహిళలందరూ 108 నైవేద్యాలు వినాయకునికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లడ్డు వేలం కార్యక్రమం...



ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 03(మనసాక్షి గొంతుక: )వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో ఆదర్శ యువజన సంఘమ్ ఆధ్వర్యంలో వెలసిన గణేష్ లడ్డు వేలం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో మొదటి లడ్డు 55000 బీజేవైఎం మండల్ ప్రధాన కార్యదర్శి సిరిసాల సాయి నాథ్ 2వ లడ్డు7500 గణేష్ గౌడ్ 3వ లడ్డు 4300 అంబటి శ్రీనుకలశం 9500 టప్ప రాజుసొంతం చేసుకున్నారు....



# వితంతువుల, వికలాంగుల సభను విజయవంతం చేద్దాం... ఎర్ర గణేష్

మన సాక్షి గొంతుక పతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్దులు వితంతువులు వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ 8 తేదీ కందుకూరు మండలానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచాలని డిమాండ్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల. గీత కార్మికులు .బీడీ కార్మికులు. చేనేత పెన్షన్లన్నీ 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ మహేశ్వర నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులను వృద్ధులను వితంతులను అందర్నీ పెద్ద ఎత్తున తరలించి విధవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 03 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు

## నాదర్గుల్ ప్రభుత్వ హోమియో వైద్యశాల దుస్థితి

### వైద్యులు లేని ఆసుపత్రి, ఇబ్బందులు పడుతున్న ప్రజలు






( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, బాలాపూర్ మండలం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రభుత్వ హోమియో వైద్యశాల గత మూడు నెలలుగా వైద్యులే లేని శూన్యావస్థలో ఉంది. ప్రతిరోజూ 80-100 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి చేరుకుంటున్నా, వారికి చికిత్స అందించే హోమియోపతి వైద్యులు అందుబాటులో లేరు.అదనంగా, మందులు ఇవ్వాల్సిన మెడిసినిస్ట్ సిబ్బంది కూడా తరచూ గైర్హాజరు అవ్వడం వల్ల, ప్రభుత్వ వైద్యసేవల కోసం ఆశపడి వచ్చే ప్రజలు తిరిగి నిరాశతో వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు "డాక్టర్లు లేని ఆసుపత్రి ప్రజలకు ఏమి ఉపయోగం?ప్రజలకు ఆశ కలిగించి, తిరిగి నిరాశపరచడం ఎందుకు?"డిమాండ్లుఖాళీగా ఉన్న వైద్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలి.మెడిసినిస్ట్ సిబ్బంది క్రమబద్ధంగా హాజరు అవ్వేలా చర్యలు తీసుకోవాలి.ఆసుపత్రిని పూర్తిస్థాయిలో సిబ్బందితో నింపి, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చూడాలి.ఇంత దారుణమైన నిర్లక్ష్యం కొనసాగితే, ప్రజలు ఆందోళనకు దిగక తప్పదు.అధికారులు కళ్ళు తెరచి వెంటనే చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.



# చౌదర్ పల్లి లో తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ బుధవారం మండల అధ్యక్షులు గౌర నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వంగల కృష్ణ, జక్కా రామ్ రెడ్డి హాజరై, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో యాచారం మండలంలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి సత్తా చాటుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ ద్వారానే రాజకీయ చైతన్యం వచ్చిందని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు దామోదర్ రెడ్డి, నక్క మహేందర్ యాదవ్, కొంగర వెంకట్ రెడ్డి, లతీఫ్, మండల నాయకులు నక్క వెంకటేష్, సభావత్ అర్జున్, ఇంజమల్ల దాసు, చౌదర్ పల్లి గ్రామ నాయకులు మాజీ ఎంపిటిసి కొంగర జంగయ్య, కొమ్ము యాదయ్య, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తదనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు కొమ్ము యాదయ్య ,ఉపాధ్యక్షులు గొర్రె బీరప్ప ,కొంగర యాదయ్య, ప్రధాన కార్యదర్శి కొంగర శ్రీశైలం, కార్యదర్శులు గొర్రె మల్లేష్ ,ముక్కెర యాదయ్య,కోశాధికారి,కొమ్ము మల్లయ్య ,సలహాదారులు ముక్కెర రాములు, కొంగర జంగయ్య, సన్నాయిల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహరైన్ లో ఘనంగా పద్మశాలి సమాజ్ వినాయక చవితి వేడుకలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 03మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)పద్మశాలి సమాజ్ బహరైన్ వారి ఆధ్వర్యంలో బుధవారం వినాయకచవితి వేడుకలు మహారాష్ట్ర కల్చరల్ హాల్ మనామలో అంగరంగ వైభవంగా జరిగాయి. బహరైన్ లో నివసిస్తున్న పద్మశాలీయులు అందరూ కుటుంబ సమేతంగా హాజరై వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పద్మశాలి సమాజ్ బహరైన్ 10 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా సభ్యులందరూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుకున్నరు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు అల్లే గంగాధర్ నేత,అధ్యక్షులు దొంతల శంకర్ నేత,ఉపాధ్యక్షులు బాలే శ్రీధర్ నేత,ప్రధాన కార్యదర్శి అవధూత నరేష్ నేత, కోశాధికారి మేరుగు శ్రీనివాస్ నేత,జాయింట్ సెక్రటరీలు కాచర్ల వంశి నేత, జోగనాగరాజు నేత,సభ్యత్వ కార్యదర్శి దీకొండ శ్యాంప్రసాద్ నేత, మీడియా సెక్రెటరీ సాంబారి కార్తీక్ నేత.ఈవెంట్/సాంస్కృతిక కార్యదర్శి జక్కుల కిరణ్ నేత, సంక్షేమ కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్ నేత,సలహా కమిటీ సభ్యులువేముల కృష్ణ నేత,యేముల సుధాకర్ నేత,గంగుల సుదర్శన్ నేత,భోగ సత్యనారాయణ నేత, నాయిని మధు నేత,దూలం రాజశేఖర్ నేత,బాలే పరమేశ్వర్ నేత,బొల్లావత్రి చిన్న భూమేశ్వర్ నేత,పెంబి. మహేందర్ నేత ఇతర సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000/- రూల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ ఈరోజు తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ%ౌ% రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సదిమెల రామచంద్రం తన భార్య కనకవ్వను తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. మద్యం సేవించి గొడవలు పెట్టడంతో పాటు 2016 డిసెంబర్ 2న ఉదయం 6 గంటల సమయంలో భార్యను దారుణంగా కొట్టాడని, టార్చ్‌లైట్‌తో దాడి చేసి గాయాలు చేశాడని తెలిపారు.వేధింపులు భరించలేక బాధితురాలు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు నిందితుడు సదిమెల రామచంద్రం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అనంతరం అప్పటి ఎస్.ఐలు చిట్టిబాబు, ప్రవీణ్ చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా, ఎస్.ఐ గణేష్, సీఎంస్ ఎస్.ఐ శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ తో పాటు 12 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.నిందితుడు రామచంద్రం పై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి ప్రవీణ్ మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ : వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ భక్తులకు సూచించారు.బుధవారం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో డీసీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తి మార్గంలో నడిస్తే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు.వేడుకల్లో భాగంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డీసీపీ ప్రారంభించారు.అనంతరం అసోషియేషన్ ప్రెసిడెంట్ బాల్దే దేవేందర్ డీసీపీని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాడూరి వెంకట్ రెడ్డ్,మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన అసెంబ్లీ స్పీకర్

# గడ్డం ప్రసాద్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కల్ కోడా మాజీ సర్పంచ్ రాచన్నను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం పరామర్శించారు. గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో గల గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను స్పీకర్ పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్య పరీక్షలపై డాక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అపర్ణ, వీరప్పలను ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్టు స్పీకర్ తెలిపారు. స్పీకర్ వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




## వినాయక పూజ లో పాల్గొన్న చేనేత

# సహకార సంఘం అధ్యక్షుడు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 విజయభాస్కర్ గద్వాల పట్టణం వేద నగర్ నందు టీం వక్రతుండా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం దగ్గర జరిగిన అన్నదాన కార్యక్రమంలో గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ రామలింగేశ్వర్ కాంళ్లే గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి  ఈవిధంగా ధార్మిక కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని చేనేత కార్మికులు అందరూ కలిసికట్టుగా ఈ పూజా కార్యక్రమాలు జరపడం చాలా సంతోషకరం ఇదే విధంగా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఈ తొమ్మిది రోజుల నవరాత్రుల వేడుకలలో భాగంగా స్వామివారి పూజా కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన యూత్ సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ కార్మిక సంఘం నాయకులు పగుడాకుల గోపాల్ నీలి శంకర్ నీలి శేఖర్ వీరన్న వీరేష్ యూత్ సభ్యులు పగుడాకుల జగన్ నీలి శ్రీధర్ అఖిల్ జయంత్ కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి
గొంతుక
గురువారం04
సెప్టెంబర్ 2025



## గణనాధుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొన్న గణనాధునికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అదేవిధంగా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని పాడిపంటలు పండి సిరిసంపదలు కలగాలని గణనాథుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించాలని యూత్ సభ్యులకు ఆయన సూచించారు. అదేవిధంగా యువత కొన్ని సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి,కే మహేందర్, జి శ్రీకర్ ,చింటూ, సతీష్ ,నాగరాజు ,శివ, మహి, జంగయ్య, ప్రవీణ్ సాయి ,సృజై ,ఈ మహేందర్, ఈ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం గడ్డ సబితమ్మ అడ్డ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ యువనాయకులు, కార్యకర్తలు 44 మంది పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం యూత్ అధ్యక్షుడు మంచే పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాయినింగ్ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## యూరియా కోసం ధర్నా

### పలువురు బి ఆర్ ఎస్ నాయకులు అరెస్ట్



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సరిపడా యూనియన్ అందించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని రైతులు యూరియా కోసం రోడ్ల మీదకి వచ్చిన దొరకడం లేదని బుధవారం గుర్రంపోడు మండలంలోని నల్లగొండ నుండి దేవరకొండ రహదారిపై బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో యూరియా కోసం ధర్నా చేపట్టారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ తీరుపై మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు రైతులు యూరియా కొరకు రోడ్లపైకి వస్తున్న రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదని ప్రతిరోజు రైతులు తెల్లవారు జాము నుండి యూరియా కొరకు క్యూ లైన్ లో నిలబడినా కూడా యూరియా దొరకడం లేదన్నారు. రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం త్వరలోనే రైతులు చెబుతారని అన్నారు. యూరియా విత్తనాల సరఫరా లో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని నాగులవంచ తిరుపతిరావు అన్నారు. ధర్నా చేసే విషయం స్థానిక ఎస్సై పసుపులేటి మధుకు సమాచారం అందడంతో ధర్నా చేసే నాయకులను చెదరగొట్టి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ పలుకు జగదాంబ పలుకు!

## కాళేశ్వరం అవినీతికి కవితే సాక్ష్యం




షాద్‌నగర్, సెప్టెంబర్ 3 (మన సాక్షి గొంతుక):"తెలంగాణ రాష్ట్రాన్ని సెంటిమెంట్ పేరుతో దోచుకున్నవాళ్లు%ౌ% ఇప్పుడు అవినీతి కమ్ము చెక్కలాగా బహిర్గతమవుతోంది" అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కన్నకూతురు కవితే స్వయంగా "కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగింది" అని చెబుతుంటే, బిఆర్ఎస్ నాయకులు భయంతో గజగజ వణుకుతున్నారని, అందుకే కవితను పార్టీ నుండి బహిష్కరించారని మండిపడ్డారు. "అవినీతిని ప్రశ్నిస్తే%ౌ% దిష్టిబొమ్మలు దహనం చేయడం అంటే ఏమిటి? ఉల్టా చోర్ కొత్వాల్ దాటా కాదా?" అని ఎమ్మెల్యే శంకర్ ప్రశ్నించారు.గత పదేళ్లలో మిషన్ భగీరథ, కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టులన్నీ కమీషన్ల మయమై పోయాయని, వేల కోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబం దండుకున్నారని ఆరోపించారు. "చేసిన పాపాలు ఊరికే పోవు జస్టిస్ ఘోష్ నివేదిక స్పష్టంగా చెబుతోంది. దాంతో భయపడి కోర్టు ద్వారాలు తట్టడం బిఆర్ఎస్ దోపిడీకి నిదర్శనం" అని ఎమ్మెల్యే దుయ్యబట్టారు."కన్నకూతురే 'మీరు దొంగలు' అంటుంటే%ౌ% రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు కాల్చే అర్హత మీకుందా?" అని ప్రశ్నించిన శంకర్, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్%-%హరీష్‌రావులు చట్టాల వెనుక దాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ సెంటిమెంట్‌ను లూటీకి వాడుకున్నారు"పదేళ్ల పాటు తెలంగాణ సెంటిమెంట్‌ను ముసుగుగా పెట్టుకుని దోపిడీ చేసిన పాలకులుఇప్పుడు మట్టికొట్టుకుని పోతున్నారు. ఇది వాళ్లు చేసుకున్న పాపమే" అని ఎమ్మెల్యే శంకర్ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, నిజాంసాగర్ వంటి ప్రాజెక్టులు ఇంకా సజావుగా సాగునీరు ఇస్తుంటే%ౌ% కేసీఆర్ కాలంలో కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్ల ముచ్చటగానే మిగిలిపోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు."ప్రజల డబ్బులు దోచుకొని, ఇప్పుడు రోడ్లపై సిగ్గు లేకుండా ఆందోళనలు చేస్తున్నారంటే అవగాహన లేని సన్యాసుల్లా ఉన్నట్టే. మీ అవినీతి అక్రమాలు అన్నీ ఇన్ని కావు%ౌ% దేవుడు కూడా క్షమించడని ప్రజలు గట్టిగా చెబుతున్నారు" అని శంకర్ ఫైర్ అయ్యారు."ప్రజల డబ్బులపై బిఆర్ఎస్ పెట్టిన పన్నాగాలు%ౌ% ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. జస్టిస్ ఘోష్ నివేదికలోని సత్యాలు ఎట్టకేలకు వెలుగులోకి వచ్చాయి. కేసీఆర్, హరీష్‌రావు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం ప్రజలు అంగీకరించరు" అని ఎమ్మెల్యే శంకర్ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గూడ వీరేశం, కే. చెన్నయ్య, రఘునాయక్, మసూద్ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లేష్, జాకారం చంద్రశేఖర్, మహమ్మద్ ఇబ్రహీం, సీతారాం, లింగారెడ్డి, గూడెం అశోక్, రాయికల్ శ్రీనివాస్, అంబటి ప్రభాకర్, ముబారక్ ఖాన్, సింగారం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ చేసిన చేగుంట ఎస్సై

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 3 చేగుంట మండల కేంద్రంలో చేగుంట ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేగుంట పట్టణ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది . సెప్టెంబర్ 19 20 21 తేదీలలో జరిగే ఫోటో ఎక్స్పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకొని నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాల్సిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆరుట్లపోచయ్య, కోశాధికారి యశ్వంత్, ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కర్రే ప్రకాష్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



చేగుంట మన సాక్షి గొంతుక స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 3చేగుంట మండల కేంద్రం చెందిన సీనియర్ జర్నలిస్టు కర్రె ప్రకాష్ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు ప్రకాష్ మృతయంపై పూలమాలవేసి నివాళు లర్పించారు, తెలంగాణ ఉద్యమంలో ప్రకాష్ చురుకుగా పాల్గొనాలని 15 సంవత్సరాల నుండి ఆయనతో ఉన్న సంబంధం మరిచిపోలేనీదని, ప్రకాష్ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మూదాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, డాక్టర్ రమేష్, సోమ సత్యనారాయణ, శ్రీకాంత్ యాదవ్, ఆలీ, ఎర్ర యాదగిరి, మురారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాటి రామలింగం ధన్యజీవి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 3 హైదరాబాద్ సిపిఐ నాయకుడు ఖమ్మంపాటి రామలింగం ధన్యజీవి అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారంనాడు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఖాసీంపేటలో జరిగిన దివంగత సిపిఐ నేత ఖమ్మంపాటి రామలింగం సంతాపసభకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండి తన యావత్తు జీవితాన్ని ప్రజలకి అంకితం చేసిన ఖమ్మంపాటి రామలింగం ధన్యజీవి అని ఆయన కొనియాడారు.నిత్యం పేద ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల స్పందిస్తూ తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని అలాంటి మహనీయుల జీవితం అందరికీ ఆదర్శప్రాయమని చిన్న వయసులోనే రామలింగం భౌతికంగా మనకు దూరం కావడం బాధాకరమని అయినప్పటికీ ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు .బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ప్రజా జీవితం గొప్ప వరమని ప్రజల కోసం జీవించడం వారి బాగోవులే తన బాగోగులుగా భావించడం మహనీయుల లక్ష్యమని తన జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన రామలింగం జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని తను జీవించిన కాలం మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాలకే అంకితం చేయడం తన కుటుంబంలోని సభ్యులను కూడా సిపిఐ పార్టీ సభ్యులుగా చేర్పించి విద్యార్థి యువజన మహిళా రంగాల్లో తన కుటుంబాన్ని అంకితం చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు సంతాప సభకు రేగట్టే లింగయ్య అధ్యక్షుడు వహించగా ఇఫ్సో రాష్ట్ర కార్యదర్శి కె వి ఎల్ మండల సిపిఐ కార్యదర్శి ఖమ్మం పాటి రాము సిపిఐ సీనియర్ నాయకులు ఖమ్మం పాటి అంతయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు ఐఎల్ఏ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ సిపిఐ నాయకులు అనంతుల మల్లీశ్వరి చామల అశోక్ దంతాల రాంబాబు రాజారాం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు మల్లయ్య ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను మహిళా సమాఖ్య నాయకురాలు దేశ గాని హేమలత బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ ఖమ్మంపాటి రామలింగం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాలాపూర్ మహా గణపయ్య సేవలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి,సివి ఆనంద్,శ్రీరాములు



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులందరితో కలిసి ఘనంగా సత్కరించి మహా ప్రసాదాన్ని అందించారు.అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహా గణనాథుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,బిజెపి బడంగ్ పేట్ మరియు మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు,భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులు, మాజీ కార్పొరేటర్లు మరియు సంగ్ పరివార్ నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి...

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 3



చిన్న శంకర్పేట మండలం ఖాజాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను ఎంపీడీవో దామోదర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆయన ఖాజాపూర్ గ్రామస్తులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తగా పడాలని ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ తో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్ మీనా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం...

మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 03. తొర్రూర్ పట్టణ కేంద్రంలో బుధవారం వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరాల గీత సి ఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో ప్రతిభా నగర్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హెూమం నిర్వహించి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం లంబోదరుడు భక్తులకు మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమంలో సుమారు 400 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ సభ్యులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపూర్‌లో తాగునీటి బోరు, వంతెన నిర్మాణానికి చర్యలు



మన సాక్షి గొంతుక/(సెప్టెంబర్,03,మహమ్మదాబాద్ ప్రతినిధి): మహమ్మదాబాద్ మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామంలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేందుకు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి నిధుల నుండి తాగునీటి బోరును ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ చర్యలు ప్రారంభమయ్యాయి.ఇందిరమ్మ ఇండ్ల దశను కూడా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పరిశీలించి, లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ధర్మపూర్ గ్రామం%-%గొల్లగడ్డకు మధ్యలో ఉన్న కాల్వపై వంతెన నిర్మాణ అవసరాన్ని స్థానిక నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి మాజీ ఎంపీపీ మాజీ ఎంపీటీసీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ఈ విషయాన్ని మన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి దృష్టికి



తీసుకు వెళ్తామని వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ ఎంపిటిసి వెంకట రాములు, మాజీ కోఆప్షన్ మెంబర్ ఈసా బస్రావి, ధర్మపూర్%-%గొల్లగడ్డ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):కోత్తవాడలో పాత కూరగాయల మార్కెట్ దగ్గర ప్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వహిస్తున్నా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 22వ డివిజన్ కార్పొరెటర్ బస్వరాజు కూమరస్వామి మరియు 23వ డివిజన్ మాజి కార్పొరెటర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యెలుగం లీలావతి సత్యనారాయణ పాల్గొని అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భక్తులు భారీ ఎత్తున పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్స్ తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గంలో పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం



నియోజకవర్గంలో శ్రీ వినాయక నవరాత్రుల సందర్భంగా పలు యువజన సంఘాల ఆహ్వానం మేరకు నెలకొల్పిన శ్రీ గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత అన్ని విధాలుగా గణేష్ మండపాలలో జాగ్రత్తలు తీసుకొని నిమజ్జన సమయాల్లో భక్తిశ్రద్ధలతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బంటి యూత్ ఫోర్స్ సభ్యులు, మండపాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు చర్యలు

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు 41వ డివిజన్లో మలేరియా సిబ్బంది పలు ఏరియాలలో బ్లీచింగ్ చల్లి సానిటేషన్ చేశారు.41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆదేశానుసారం యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ ఆధ్వర్యంలో మలేరియా సిబ్బందితో బ్లీచింగ్ చేయించి శానిటేషన్ చేయించి డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సౌందర్య,మైదం పుష్ప,మైదం సుదర్శన్ డివిజన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలకొట్ల యాకూబ్ మాట్లాడుతూ...వరంగల్ జిల్లా వ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు,మలేరియా డెంగ్యూ,చికెన్ గునియా,బోధ వ్యాధి మరియు మెదడువాపు వ్యాధి వచ్చే అవకాశం ఉన్నందున వాటి జాగ్రత్తల గురించి వివరించి.పరిసరాల పరిశుభ్రత-ప్రతి ఒక్కరి బాధ్యత సమిష్టిగా దోమల నిర్మూలన కృషి చేద్దాం-మలేరియా వారిని తరిమికొడదాం అని 41వ డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా లక్షణాలను వివరించారు.




## వినాయక నిమజ్జనం రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వినాయక నిమజ్జనం సందర్భంగా తేది:05-09-2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి తేది:07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐ.పి.ఎస్,వరంగల్,హన్మకొండ మరియు కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది.కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐ.పి.ఎస్. వెల్లడించారు.ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా తేది:అనగా 05-09-2025 మధ్యాహ్నం 12:00 నుండి మరుసటి రోజు తేది: 07-09-2025 ఉదయం13:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కోనసాగుతాయి.



## సిబిఐ ఎంక్వయిరీ చేసి తక్షణమే శిక్షించాలి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు చౌరస్తాలో విలేకరుల సమావేశంలో గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ప్రెస్ మీట్ లో నిజా నిజాలు చెప్పినారు.హరీష్ రావు,సంతోష్ రావు,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపరులని కవిత చెప్పినారు.తక్షణమే వీరు పై సిబిఐ ఎంక్వయిరీ వేసి నిజా నిజాలు  బయటికి తీసి వీరిని తక్షణమే శిక్షించాలని వీరి అవినీతి సంపాదించిన డబ్బులు అన్ని ఆస్తులను రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుమ్మరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 03 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ధర్మపురి సీఐ  రాంనరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో యువత ఎక్కువమంది ఉన్నారని, మొబైల్ ఫోన్లలో ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి అత్యాశతో మోసగాళ్ల వలలో పడకూడదని హెచ్చరించారు.ముఖ్యంగా విద్యార్థిలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని స్పష్టం చేశారు. అలాగే లాటరీ గిఫ్టులు,మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐ శ్రీ ఉదయ్ కుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ మిత్ర, పోలీస్ సిబ్బంది నరేష్, ముస్తఫా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ లక్ష్మీపురం గణపతి నవరోత్సవాల



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.సందర్భంగా బుధవారం మధ్యాహ్నం నుండి అన్నదాన కార్యక్రమం అధ్యక్షునిర్వహించడం దబ్బెడ మల్లేశం. జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన భక్తులకి శ్రీ లక్ష్మీ గణపతి భక్త మండలి తరఫున అభినందన తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఓసిపి 5 మేనేజర్ అనిల్ గబెల్  కొక్కిరాల శ్రీనివాస్ రావు వినాయక మండపం సభ్యులు దెబ్బడ మల్లేశం కందుల సతీష్ మానాల ప్రభాకర్ కన్నూర్ శంకర్  మరియు యొక్క అన్నదాత కార్యక్రమానికి సహకరించిన. భక్తులు వస్తురూపే ధన రూపే కమిటీ మెంబర్స్ కి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

# అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలి



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఎంసిపిఐయు వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండల కార్యాలయం ముందు స్థానిక సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో ఎం సిపిఐ యు నగర కార్యదర్శి మాలోత్ సాగర్,నగర కార్యదర్శి వర్గ సభ్యులు చుంచు జగదీశ్వర్,ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు.6 గ్యారంటీల సంక్షేమ పథకాలను కిలా వరంగల్ మండల పరిధిలో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదని అన్నారు.అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బిల్లులు రావడం లేదన్నారు.ఖిలా వరంగల్ మండల పరిధిలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న నిరుపేద కుటుంబాలకు పట్టాలు రాక కరెంటు రోడ్లు డ్రైనేజీ సమస్య లతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల కాలంలో అకాల వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గుడిసెలు నీట మునిగి లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని కొన్ని ఇండ్లు కూలిపోయాయని తక్షణమే వారికి ఆర్థిక సాయం అందించాలని.వర్షానికి దెబ్బతిన్న రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే మరమద్ చేసి ప్రజలను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ మండల ప్రాంతంలో యూరియా దొరకక రైతులు అనేక అవస్థలు పడుతున్నారు.అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తక్షణమే యూరియా కొరతను అరికట్టాలని అధికారులకు ప్రభుత్వానికి హెచ్చరించారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు నగదు తులం బంగారం ఎక్కడ అమలు కావడం లేదని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఖిలా వరంగల్ మండల పరిధిలో స్థానిక సమస్యలను ఇందిరమ్మ ఇండ్లు పట్టాలు పెన్షన్స్ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కు గణిపాక ఓదెలు అధ్యక్షత వహించగా మండల తహసీల్దార్ శ్రీకాంత్ కి సమస్యలతో కూడుకున్న వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఐతం నగేష్,ఎగ్గని మల్లికార్జున్,మాలి ప్రభాకర్,మంద రవి,మాలోత్ ప్రత్యూష,అడుప యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలపై కుట్ర చెసింది కల్వకుంట్ల కుటుంబమే



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 03 : కోరుట్ల పట్టణంలో బుధవారం రోజున కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల అధ్యక్షులు కొంతం రాజంలు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు తెలంగాణ ప్రజల ధనాన్ని కుట్ర చేసి దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందే కాకుండా దొంగ తనం చేసిన నేరస్తుడే దొంగ దొంగ అని అరిచినట్టుగా టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి బయటకు వస్తే స్థానిక ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే 100 కోట్ల మేర కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్ట్ బినామీలకి ఇచ్చి అవినీతికి పాల్పడిన విషయం బయటకు వస్తుందని, ధర్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని,మీ నాయకుడు కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిన విషయం మర్చిపోయి ,కోరుట్ల లో ధర్నా చేయడం విడ్డూరం అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేనప్పుడు సిబిఐ విచారణ ఆదేశిస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు...ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యకల నర్సయ్య,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చికివేరి విజయ్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉప అధ్యక్షుడు సైదు గంగాధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధవేణి రవి,తదితరులు పాల్గొన్నారు.

## గణపతి హోమం మహా అన్నదానం



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 03: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీముని దుబ్బ డాక్టర్ రామచంద్రన్ ఇంటిముందు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం గణపతి హవనం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విచ్చేసిన పట్టణ ప్రముఖులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కండువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఇట్టి అన్నదాన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రముఖులు ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఆ వినాయకుని కృపకు పాత్రులైనట్లు తిరుమల గంగాధర్ తెలిపారు.

## "సైబర్ క్రైమ్" పై విద్యార్థులకు అవగాహన




మన సాక్షి గొంతుక మెట్పెల్లి సెప్టెంబర్ 03: ప్రభుత్వ జూనియర్ కళాశాల మెట్ పల్లిలో బుధవారం సీఐ వి. అనిల్ కుమార్ , ఎస్ఐ పబ్బ కిరణ్  కళాశాల విద్యార్థులకు  సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితుల్లోనూ తెలియని నెంబర్ నుండి వచ్చిన కాల్స్ కి, మెసేజ్ లకు స్పందించ వద్దని, ఇట్టి విషయాన్ని మీ కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, మిత్రులకు తెలియజేయాలని, ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్న, తీసుకున్నట్లు అనుమానం వచ్చిన వారి సమాచారాన్ని మా దృష్టికి తీసుకురావాలని లేదా మీ ఉపన్యాసకుల ద్వారా తెలియ పరచాలని, అమ్మాయిలను ఎవరైనా వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన మా దృష్టికి తీసుకు రావాలని, పోలీస్ శాఖ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ సంగెం దేవారం అధ్యక్షత వహించగా కళాశాల ఉపన్యాసకులు, బోధనేతర సిబ్బంది ఈ కార్యక్రమ%శీ%లో పాల్గొన్నారు.



## ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా జంగిటి నరేశ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం  జనగామ జిల్లా బచ్చన్నపేట తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్  టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగరీగారి ప్రీతం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి నరేష్ ని టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా జంగిటి నరేష్ మాట్లాడుతూ  ఒక సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డా నన్ను గుర్తించి నాకు ఎంత గొప్ప అవకాశం కల్పించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు  చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్  రెడ్డి ఎంపీటీసీల ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆరే ప్రశాంత్ గౌడ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తానని నాపై నమ్మకంతోఈ బాధ్యత ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, అదేవిధంగా ఎల్లవేళలా నన్ను ప్రోత్సహించి నాకు సహకరించిన మా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిధే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉపచారి ఉప సర్పంచ్ మల్లేష్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ వార్డ్ మెంబర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు అందరికీ మరియు  కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల,  అన్ని స్థాయిలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తలియజేశారు.




## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.

మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 03. తొర్రూర్ పట్టణ కేంద్రంలో బుధవారం వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరాల గీత సి ఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో ప్రతిభా నగర్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హెూమం నిర్వహించి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం లంబోదరుడు భక్తులకు మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమంలో సుమారు 400 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.  ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ సభ్యులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోడేటి బాబుకు సన్మానం చేసిన డాక్టర్ పేట భాస్కర్



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 03 :తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్ ల హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతామని వారికి ఎలాంటి కష్టాలు వచ్చిన మెకానిక్ లు అందరం ఏకమై రక్షించు కుంటామనే లక్ష్యంతో కోరుట్లలో పాల్గొన్న మెకానిక్స్ వెల్ఫేర్ సోసైటి రాష్ట్ర అధ్యక్షులు తోడేటి బాబుకు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆత్మీయ సన్మానం చేశారు.

బుధవారం కోరుట్ల ఆల్ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తోడేటి బాబు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధితో పాటు ఈమధ్యనే పట్టణంలో గుండెపోటుతో మృతి చెందిన మెకానిక్ బాలరాజు కుటుంబాన్ని ఆదుకుంటా%శీ% అని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ మెకానిక్ ల హక్కుల సాధనలో తమ సహకారాన్ని పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు.అనంతరం సంఘ నాయకులతో కలిసి ఈమధ్యనే మృతి చెందిన బాలరాజు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడేపు శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాసిరి సాంబ శివరావు, శ్రీమంతుల రమణ, ముజమ్మల్ స్థానిక నాయకులు అల్లే రమేష్, రాజారాం, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాఅన్నదానం...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ ఆగస్టు 3. తొర్రూర్ మండలం గోపలగిరి, చర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోపలగిరి,చర్లపాలెం గ్రామాలకు చెందిన ఆడపడుచులు చైర్మన్ తిరుపతి రెడ్డికి మంగళహారతులతో ఘనస్వాగతం పలకగా  యువకులు డప్పులు మోగిస్తూ భారీ ర్యాలీ తీశారు,ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం%-%ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణపయ్య ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తదితరులు పాల్గొన్నారు.



## కామునిగూడెం స్టేజి వద్ద వాహనాల తనిఖీ

సెప్టెంబర్ 3 మన సాక్షి గొంతుకఆత్మకూర్ (ఏం)మండల కేంద్రం లోని కామునిగూడెం స్టేజి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తూ,ఎస్ హెచ్ ఓ జె హనుమంతు మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలు,ఇన్సూరెన్స్, పొల్యూషన్,హెల్మెంట్,డ్రైవింగ్ లైసెన్స్,అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు,రూల్స్ అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,హెడ్ కానిస్టేబుల్ మల్లేష్,నరేష్ కుమార్,సాయి,శీను  తదితరులు పాల్గొన్నారు,







## ఆకట్టుకున్న రామక్రిష్ణ డిగ్రీ , పిజి కళాశాలల

### “లుమిన 2025” స్వాగతోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 03: కోరుట్ల పట్టణం లోని రామక్రిష్ణ డిగ్రీ. మరియు పిజి కళాశాల లో తృతీయ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు,మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ “లుమిన 2025”వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ క్రమ శిక్షణతో ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్ ,కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ, కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుని మండపం వద్ద అన్నదానం





మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో నాల్గవ వార్డులో ఏర్పాటుచేసిన గణనాధుని మండపం వద్ద, ఏళ్ల చంద్రారెడ్డి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాడు, ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని గణనాధుని దర్శించుకున్నారు, మహిళలు పెద్ద ఎత్తున లక్ష్మీ పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, ఇజ్జగిరి నరేష్, చల్ల రమేష్ రెడ్డి, కొప్పురపు రాజు రెడ్డి, ఇజ్జగిరి నారాయణ, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పసుపులేటి మధు సూచించారు.బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల ముఖ్య నాయకులు, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలు సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులను తెరిచి తమ డబ్బులను పోగొట్టుకోవద్దని అన్నారు. అదేవిధంగా త్వరలో నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదని ఎవరైనా డీజేలు పెడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అదేవిధంగా ఇసుకను కూడా అనుమతి లేకుండా ఎవరూ తీసుకురాకూడదని అనుమతి లేకుండా ఇసుకను వాడినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు గైకొని మైనింగ్ శాఖకు పంపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సూదిని జగదీశ్వర్ రెడ్డి,నిమ్మల యాదగిరి రెడ్డి, వెలుగు రవి ముదిరాజ్,జాల నరసింహ,వెలుగు సత్యనారాయణ,మండలకేంద్ర మరియు ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా కుంకుమ పూజ...

మన సాక్షి గొంతుక/తొర్రూర్ ఆగస్టు 3.తోరూర్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో వినాయక మండపం వద్ద కుంకుమ అర్చన పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. జర్నలిస్టులు సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. జర్నలిస్టులు సొంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని సమాజంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల చంద్రకళ, నన్నపురాజు మమత, పంజాల మమత, చేను అశ్విని, ఎనగందుల రాణి, సిరికొండ అరుణ, చీకటి సంధ్య రాణి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్న మండల విద్యాధికారి కే శ్రీనివాస్




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి సాగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మండల విద్యాధికారి కే శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలలో పాటలలో మంచి ప్రతిభా కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గస్థాయి పాటల పోటీలోను ఆటల పోటీలోను ఎటువంటి పక్షపాత వైఖరి అవలంబించకుండా ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్ గా నూతనంగా ఎంపికైన తిరుమలగిరి సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆటల పోటీలు పాటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీమతి విమల మాట్లాడుతూ క్రీడాకారుల సెలక్షన్స్ లో నిష్పక్షపాతంగా సెలక్టర్లు వ్యవహరించాలని తెలిపారు ఇంకా ఈ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ మాజీ హెచ్ఎఫ్ సెక్రటరీ కోడుమూరు వెంకటరామిరెడ్డి మరియు మాజీ డివిజన్ ఎజిఎఫ్ సెక్రటరీ శ్రీమతి శోభారాణి మరియు నారాయణరెడ్డి యుగంధర్ రెడ్డి వెంకట్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి శ్యామలాదేవి తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 9 ఫైర్ బాయిస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం...



మన సాక్షి ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి సెప్టెంబర్ 3 హైదరాబాద్ రాజు కాలనీలోని 9 ఫైర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. వేద మంత్రోచ్చారణ మధ్య పూజ నిర్వహించిన అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు కాలనీ సాయి నగర్ వినాయక నగర్ చెరబండ రాజు కాలనీ బాలానగర్ శోభన కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బండారి నవీన్ గౌడ్ దర్గా చిన్నభాయ్ సి ప్రదీప్ వినోద్ నాయుడు లక్ష్మణ్ రాజేందర్ ప్రసాద్ రాజు దీపక్ సంతోష్ రమేష్ ప్రశాంత్ సాయి కిరణ్ సునీల్ చంటి ఆరు వెంకటేష్ చేతన్ గౌడ్ మురళి ప్రదీప్ దుర్గా రాము. కే నారియ రాజు హను నరేష్ గురుమూక్ ప్రేమ్ శ్రీకాంత్ బాబాయ్ శ్రీకాంత్ సంతోష్ కలీం నాగరాజు షరీఫ్ నరసింహ కుమార్ సాయి సిద్దు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు..

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 03 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదర్శ యువసేన యూత్, జై భజరంగ్ యూత్, రెడ్డి సంఘం గొల్లపెల్లి,బలవొద్ది రాజు వడ్డెర సంఘాల లోని పలు గణనాథులకు ప్రత్యేక పూజలు చేసి పడి పంట బాగుండాలని కోరారు. అన్నదానం కార్యక్రమంలో సంఘ పెద్దలలో నిర్వహకులతో కలిసి పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు కట్ట మహేష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ముస్కు లింగారెడ్డి, నర్సాపురం రవీందర్, స్వచ్ఛద సేవ సంస్థ చెర్మన్, సరసని అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన శ్రీ మల్లిఖార్జున యూత్ ఆధ్వర్యంలో స్థానిక కురుమ సంఘంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.యూత్ అధ్యక్షుడు బండ సిద్దిలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదానంకు బండ సుగుణ,కోరే మల్లేశం - మమత దంపతులు ప్రసాద వితరణ చేశారు.వారికి యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెళ్ళ అన్నదానం గొప్పదని,అన్నం పర బ్రహ్మ స్వరూపం అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిలు మంజూరు చేయించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 03 : కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలలో ముగ్గరి వైద్య ఖర్చుల కోసం( 5,50,000/- ) ఐదు లక్షల యాభై వేళ రూపాయల విలువగల మూడు ఎల్ఓసిలు కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మంజూరు చేయించారు. వీనిలో ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన గట్టు హరిణి కి మంజూరైన (2,50,000/-) రెండు లక్షల యాభై వేళ రూపాయల విలువగల ఎల్ఓసి , ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన మెల్ల భూమక్కకు మంజూరైన (1,00,000/- ) ఒక లక్ష రూపాయల విలువగల ఎల్ఓసి,మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మామిడి శెట్టి మంజూష కు మంజూరైన (2,00,000/- ) రెండు లక్షల రూపాయల విలువగల ఎల్ఓసి లను మంజూరు చేసి లబ్ధిదారులకు అందచేసారు.

## కొత్తగా మంజూరైన రేషన్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



మన సాక్షి ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును బుధవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రతి ఒక్క రేషన్ దారుడు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని ప్రతిఒక్క పేదలకు సన్న బియ్యం పంపిణీతో కడుపు నింపే ప్రయత్నం చేసిందన్నారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి,శాగం రాఘవరెడ్డి,మత్స్య సహకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ,సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్,ఆవుల నాసర్ రెడ్డి,నాగేండ్ల చిన్న భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నెమలి శ్రీధర్ రెడ్డి , కాసి మల్ల ప్రవీణ్ , కెలావత్ నగేష్ వల్లందాస్ వెంకటేశ్వర్లు మండల రేషన్ షాప్ డీలర్స్, చాంద్ భాషా శాగం గోపి తదితరులు ఉన్నారు



## భారీ వర్షాలకు కూలిన కపూర్య తండా రోడ్డు మార్గం...

మన సాక్షి గొంతుక / తోరూర్ ఆగస్టు 3.తొర్రూర్ మండలంలోని చింతలపల్లి గ్రామ శివారులో ఉన్నటువంటి కపూర్య తండకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి కల్వర్టు వద్ద గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మట్టి రోడ్డు కుంగి కూలిపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కపూర్య తండకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి కల్వర్టు వద్ద రోడ్డు కూలిపోవడంతో తండా నుండి తొర్రూర్ కి రావటానికి తండావాసులు అనేక అవస్థలకు గురవుతున్నారని, తండాకు చెందిన పిల్లలు స్కూల్ కి వెళ్లాలంటే భయపడుతున్నారని పేర్కొంటూ రోడ్డు కూలిపోయి గత ఐదు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమని తండాకు వెళ్ళటానికి రోడ్డు మార్గం లేకపోవడంతో తండావాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కూలిపోయిన రోడ్డు మార్గాన్ని తక్షణమే మరమ్మత్తు చేసి తండవాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని తండావాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, తండావాసులు ధరావత్ విజయ, బాలు,ధరావత్ బీములు,గూగులోత్ సాగర్,ధరావత్ వెంకన్న,ధరావత్ రవి,ధరావత్ ప్రవీణ్, ధరావత్ యాకన్న ధరావత్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఒక యూరియా కట్టా కోసం.రైతన్నహరిగోసలు...

### పోలీస్ బందోబస్తుతో యూరియా పంపిణీ.

తిరుమలాయపాలెం. మన సాక్షి గొంతుకఒక యూరియా కట్టా కోసం రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. 20 రోజులుగా యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం కాకరవాయి, బీరోలు,సుబ్లేడు,బచ్చోడు, పైనం పల్లి,తిరుమలాయపాలెం, తాళ్లచెర్వు, మహమ్మదాపురం, హైదర్ సాయి పేట, ఎర్రగడ్డ, తేట్టెలపాడు, జల్లేపల్లి, పిండిప్రోలు, పాతర్లపాడు గ్రామపంచాయతీల వద్ద తెల్లవారుజాము నుండి రైతులు వందలాదిగా క్యూ లైన్ లో నిలుచున్నారు. బుధవారం సుమారు 110 బస్తాలు మాత్రమే యూరియా వస్తుండడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. తెల్లవారుజామున 4 గంటల నుండి రైతులు క్యూ లైన్ లో నిల్చుని యూరియా కోసం బారులు తీరారు. ఉదయం 9 గంటలైనా కొన్ని గ్రామాలలో వస్తాయన్న 110 బస్తాలు రాకపోవడంతో టోకెన్లు తీసుకొని గ్రామపంచాయతీ ఎదుట పడిగాపులు కాస్తున్నారు.. ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఇస్తామనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. మరుసటి రోజు కూడా ఈరోజునే టోకెన్లు ఇస్తుండటంతో గ్రామపంచాయతీ ఎదుట రైతులు యూరియా కోసం బారులు తీరారు. యూరియా బస్తాలు తక్కువ ఉండటంతో రైతులు వరుసలో నిలబడటానికి పోటీపడ్డారు. పోలీసులు రైతులకు నచ్చజెప్పి వరుసలో ఉంచారు.



## 9 ఫైర్ బాయిస్ యూత్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ కి సన్మానం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 3 హైదరాబాద్ రాజు కాలనీలోని ప్రాంతంలో 9 ఫైర్ బాయిస్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మన సాక్షి జర్నలిస్ట్ రాజగోపాల్ ను యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొదట శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బండారి నవీన్ గౌడ్ దర్గా చిన్న భాయ్ సి ప్రదీప్ వినోద్ నాయుడు లక్ష్మణ్ రాజేందర్ ప్రసాద్ రాజు దీపక్ సంతోష్ రమేష్ ప్రశాంత్ సాయి కిరణ్ సునీల్ చంటి ఆరు వెంకటేష్ చేతన్ గౌడ్ మురళి ప్రదీప్ దుర్గా రాము. కే నారియ రాజు హను నరేష్ గురుమూక్ ప్రేమ్ శ్రీకాంత్ అనీష్ రెడ్డి బాబాయ్ శ్రీకాంత్ సంతోష్ కలీం నాగరాజు షరీఫ్ నరసింహ కుమార్ సాయి సిద్దు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.